గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.రాజా ఎలాంగో

సిఆర్ఎల్. ఎం. పి. నెం. 1305/2015

మరియు క్రిమినల్ అప్పీలు నెం. 637/2015

-

తీర్పు:

-

ప్రత్యేక సెషన్స్ జడ్జి, నిజామాబాద్ తేదీ 01.07.2015న ఎస్.సి.నెం.19/2013 లో ఎస్ సి'& ఎస్టి (అకృత్యాల నిరోధక చట్టం) లో ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ అప్పీలుదారు ప్రస్తుత అప్పీలును దాఖలు చేశాడు. సదరు సెషన్స్ కేసులో ప్రాజ్ఞ ప్రత్యేక సెషన్స్ జడ్జి గారు అప్పీలుదారును దోషిగా నిర్ధారించి, సెక్షన్ 498-A IPC మరియు షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల సెక్షన్ 3(i)(xii) (అకృత్యాల నిరోధక) చట్టం, 1989 ప్రకారం నేరాలకు సంబంధించి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షను మరియు రూ.50,000/- (యాభై వేల రూపాయలు) లను జరిమానా ను అమలుచేసి అది విఫలమైనచో దీనికి సంబంధించి ఆరు నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించాలి.జరిమానాకు సంబంధం లేకుండా, భాధితుడికి పరిహారముగా పి.డబ్ల్యూ.3 కి రూ.75,000/- లు చెల్లించాలని ఆదేశించా..ఈ రెండు శిక్షలను ఏకకాలంలో అమలు చేయాలని ఆదేశించారు.

ఈ విషయాన్ని విచారణకు స్వీకరించినప్పుడు, ఇరు పక్షాల న్యాయవాదులు తెలుపునది ఏమనగా, ఇరు కక్షిదారులు రాజీ చేసుకున్నారని, అందువలన నేరములను మాఫీ చేయవలసినదిగా మరియు నిందితుడికి దోషిత్వ నిర్ణయము మరియు విధించబడిన శిక్షను రద్దుచేయాలని కోరుతూ

క్రిమినల్ ఎం.పి.నెం.1305/2015 ను దాఖలు చేశారు.

ఇరు పక్షాలు, వారి న్యాయవాదులు సిఆర్ఎల్. ఎం. పి. నెం. 1305/2015 లోని పిటిషన్ మరియు అఫిడవిట్ పై సంతకం చేశారు.న్యాయస్థానము లో హాజరైన ఇరుపక్షాలు కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించాయి.ఇరు పక్షాలు మధ్య రాజీ పరిష్కరించబడిందని దీనికి మద్దతుగా దాఖలు చేసిన పిటిషను మరియు అఫిడవిట్ తెలుపుతుంది.

ఇరు పక్షాల మధ్య సామరస్యపూర్వక పరిష్కారాన్ని దృష్టిలో ఉంచుకుని, సీఆర్ఎల్ ఏ. ఎం. పి. నెం. 1305/2015 లో రాజీకి సంబంధించి ఉత్తర్వు ఇవ్వబడినది.తదనుగుణంగా, ప్రత్యేక సెషన్స్ జడ్జి, నిజామాబాద్, తేదీ.01.07.2015 న స్పెషల్. ఎస్.సి. నెం.19 /2013లో ఎస్. సి. ఎస్. టి. (అకృత్యాల నిరోధక) చట్టము కింద జారీ చేసిన తీర్పును రద్దు చేస్తూ, అప్పీలును అనుమతించారు. అప్పీలుదారు నేరాల నుండి నిర్దోషిగా చేయడమైనది. అప్పీలుదారు ఇప్పటికే చెల్లించిన జరిమానా మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఆదేశించారు.ఈ రాజీ రికార్డు లో ఒక భాగం గా ఉండాలని నిర్దేశించడమైనది.

ఈ అప్పీలులో దాఖలైన వివిధ పిటిషన్లు ఏవైనా పెండిగ్ లో ఉంటే వాటిని ముగించడమైనది

తేదీ.10.09.201
5

_ _ _ _ _ _ _ _ _ _ _
రాజా ఎలాంగో, న్యాయమూర్తి.